క్లుప్తంగా

కేవీపాలెంలో కుక్కల పట్టివేత


కుక్కలను అదుపులోకి తీసుకుంటున్న సిబ్బంది

బల్లికురవ: మండలంలో కొమ్మినేని వారిపాలెంలో 2 నెలలుగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులు చేస్తున్న కుక్కల స్వైర విహారానికి బుధవారం సాయంత్రంతో చెక్ పెట్టారు. సర్పంచ్ యర్రా శాంతమ్మ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో సుమారు 250 కుక్కలను మంగళవారం ఉదయం నుంచి పట్టించి అటవీ ప్రాంతానికి వాహనంలో తరలించారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చీరాల టౌన్: కలెక్టర్ ఆదేశాల మేరకు చీరాల మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న 4 గ్రామ వలంటీర్ పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపీడీవో నేతాజీ బుధవారం తెలిపారు. తోటవారిపాలెం 1 సచివాలయం 1 పోస్టు, ఈపురుపాలెం 1 సచివాలయంలో 2, ఈపురుపాలెం 4 సచివాలయంలో 1 వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు ఉన్న వారు ఈనెల 9లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

చీరాల టౌన్: ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇస్తున్న వైఎస్సార్ భరోసా పింఛన్ల పంపిణీని వలంటీర్లు పూర్తి చేయాలని ఎంపీడీవో నేతాజీ సూచించారు. బుధవారం దేవాంగపురి, రామకృష్ణాపురం, సాల్మన్‌సెంటర్, ఈపురుపాలెం గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న పంపిణీ పరిశీలించారు. మండలంలో 11536 మందికి రూ.2.69 కోట్లు నగదు విడుదల చేసిందన్నారు. పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లున్నారు.

అదుపులో గ్రానైట్ లారీ

బల్లికురవ: పర్మిట్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీని బుధవారం మైన్స్ ఆర్‌ఐ రాజు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఈర్లకొండ నుంచి వేమవరం జంక్షన్ వైపు పర్మిట్ లేకుండా అక్రమంగా వెళుతున్న లారీని అదుపులోకిసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పర్మిట్ లేకుండ గ్రానైట్ మీటరు, ముడిరాళ్లు, శ్లాబులు తరలించటం చట్టరీత్యా నేరమని ఆర్‌ఐ హెచ్చరించారు.

విద్యార్థులను తీర్చిదిద్దండి


వైదనలో మాట్లాడుతున్న డిప్యూటీ ఈవో

బల్లికురవ: ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత గుర్తెరిగి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ ఈవో ఆర్. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కొప్పరపాడు, వైదన, కొమ్మినేనివారిపాలెం, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, నూరుశాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసరావు, ఎస్.మారుతి, టి. హరిబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

చీరాల అర్బన్: ఈనెల 21న విజయవాడలో ఏపీ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర మహాసభకు ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీఓస్ తాలూకా అధ్యక్షుడు చింతా శేషుబాబు తెలిపారు. మంగళవారం చీరాలలోని ఎన్జీఓ భవనంలో తాలూకా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈనెల 21,22 తేదీల్లో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తాలూకా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు రవి, సతీష్, సౌభాగ్యవతి, వీరకుమారి, బాషా, ప్రసాద్, శ్రీనివాసరావు, శ్యాంబాబు, బొనిగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలీసులపై దౌర్జన్యం.. కేసు నమోదు

మార్టూరు: పోలీసుల విధులను అడ్డుకొని వారిపై దౌర్జన్యం చేసిన విషయమై ఓ వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం కేసు నమోదైంది. మార్టూరు బలరాం కాలనీలో నివాసం ఉండే గౌరై వేణు బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌కు వచ్చి రిసెప్షన్ విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ వై. అనితను ఉద్దేశించి అకారణంగా ఆవేశంతో మాట్లాడుతున్నాడు. ఈ సమీపంలో ఉన్న మరో కానిస్టేబుల్ వి. కృష్ణమూర్తి వేణును ఉద్దేశించి ఏం కావాలి? ఏం జరిగింది? అంటూ ప్రశ్నించాడు. వేణు, ఇద్దరికీ కసమాధానం చెప్పకుండా దుర్భాషలాడుతూ మీరు స్టేషన్‌లో ఎలా పనిచేస్తారో చూస్తానంటూ దౌర్జన్యానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో స్టేషన్‌లోని మిగిలిన సిబ్బంది, స్థానికులు వారిస్తున్నా వేణు వినకుండా స్టేషన్ గోడలపై పిడిగుద్దులు గుద్దుతూ పోలీసులకు సవాల్ విసురుతూ వారిపై తిరగబడ్డాడు. అనిత ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ కె. కమలాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.


పర్చూరులో గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్న ఆమంచి కృష్ణమోహన్


కొరిశపాడులో కిట్లను పంపిణీ చేస్తున్న అధికారులు

పౌష్టికాహారంతో ఆరోగ్యానికి రక్ష

పర్చూరు (చినగంజాం): భారత పౌరులను బలంగా ఉంటేనే దేశం పటిష్టంగా ఉంటుందని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బుధవారం పర్చూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఆరోగ్యవంతమైన బాలురు, బాలికలను అందిస్తున్న శిశు సంక్షేమ శాఖకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. గర్భిణులను చీర, జాకెట్, గాజులతో ఘనంగా సన్మానించారు. పర్చూరు సీడీపీఓ సుభద్ర, ఇంకొల్లు సీడీపీఓ ఝాన్సీ, పర్చూరు పంచాయతీ కార్యదర్శి గౌస్ బాషా, పర్చూరు సర్పంచ్ ఝాన్సీ లక్ష్మి, వైస్ ఎంపీపీ ప్రసన్న, నాగులపాలెం ఎంపీటీసీ సరోజిని, మండల పార్టీ కన్వీనర్ కఠారి అప్పారావు, తోకల కృష్ణమోహన్, నాగమణి, శివకుమారి, కోలా రామకృష్ణ, దగ్గుబాటి రామకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ రాఘవయ్య, కోట శ్రీను, ఒగ్గిశెట్టి ప్రసాద్, జంగా అనిల్, లంకా శివ, మాజీ వైస్ చైర్మన్ గాదె సురేష్, గౌతమ్, హేమంత్, మున్నం నాగేశ్వరరెడ్డి, కంచనపల్లి రమేష్, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్‌లు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

పర్చూరు పంచాయతీ ఇంద్రకాలనీకి చెందిన రాజారావు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆమంచి కృష్ణమోహన్ బుధవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చడంతో పాటు వారికి భరోసా ఇచ్చారు.

కారంచేడు: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు ప్రారంభించారు. మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, అరకేజీ ఆయిల్, 12 కోడిగుడ్లు, రెండున్నర లీటర్ల పాలు, రెండు కేజీల రాగిపిండి, ఒక కేజీ అటుకులు, పావుకేజీ బెల్లం, వేరుశనగ చిక్కీలు, ఎండు ఖర్జూరాన్ని ప్యాక్ చేసి అందిస్తున్నామన్నారు. సర్పంచ్ బాలిగ శివపార్వతి, తహసీల్దారు ఎస్. వెంకటరత్నం, సూపర్‌వైజర్ హిమబిందు పాల్గొన్నారు.

వేటపాలెం: పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి సూచించారు. రామన్నపేట పంచాయతీ పరిధిలో కిట్లు అందించారు. కార్యకర్త నాగూర్ బీ, హెచ్‌ఎం కర్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

మేదరమెట్ల: ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి కొరిశపాడులో కిట్లు అందజేశారు. తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ విజయకుమార్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. యర్రబాలెంలో సర్పంచ్ బలిమూరి నాగరాజు కిట్లను అందజేశారు.

ఇంకొల్లు (చినగంజాం): జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహార కిట్‌లను అందజేశారు. ఎంపీడీఓ ఎస్‌ఎం రాజ్యలక్ష్మి, ఏపీఎం టి. మోహనరావు, ఎంపీటీసీ హయేషాబుడే, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు: మండలంలోని వలపర్లలో బుధవారం పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త వై. రేచల్, ప్రధానోపాధ్యాయురాలు నాగసుధాకళ్యాణి, ఏఎస్‌ఎం ఎస్‌కే మోనా సీహెచ్‌ఓ బీ. సారిక ఇతర ఉపాధ్యాయులు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం ఎంతో శ్రేయస్కరం అని చెరుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మైత్రేయి అన్నారు. పోతుకట్లలో కిట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, జీవని, సుబ్బాయమ్మ, హెల్పర్‌లు వెంకటేశ్వరమ్మ, సునీత పాల్గొన్నారు.


అద్దంకి : పౌష్టికాహారం అందజేస్తున్న కౌన్సిలర్


చీరాల: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లు అందిస్తున్న దృశ్యం

పంగులూరు: తల్లిపాలతోనే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ అన్నారు. బుధవారం పంగులూరు సచివాలయంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అనురాధ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ఈ పాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందని, అమృతంతో సమానమన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటూ, ఐరన్ మాత్రలు మింగాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పౌష్టికాహారం కిట్లు అందజేశారు. ఎంపీడీవో రామాంజనేయులు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, రామారావు, పంచాయతీ సెక్రటరీ సునీత తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: స్థానిక కాకానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో వార్డు కౌన్సిలర్ బాలు బుధవారం గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. మండలంలోని వేలమూరిపాడు గ్రామంలో సర్పంచ్ అందజేశారు.

చీరాల అర్బన్: అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లు అందిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్.జె రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణ మండపంలో చీరాల, వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పది రకాల నాణ్యమైన సరుకులను నెలకు రెండు సార్లు పంపిణీ చేస్తామన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


పర్చూరు: బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న వైద్యాధికారి మైత్రేయి


పంగులూరు: గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న సర్పంచ్, ఎంపీడీవో


బాలింతలకు, గర్భిణులకు టేకోహోం రేషన్ అందిస్తున్న సూపర్‌వైజర్లు


కారంచేడులో టీహెచ్‌ఆర్ కిట్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ, తహసీల్దార్


వేటపాలెం: కిట్‌ను అందిస్తున్న జెడ్పీటీసీ తిరుమలాదేవి


ఇంకొల్లులో పౌష్టికాహారం అందిస్తున్న జెడ్పీటీసీ శ్రీలక్ష్మి


ఘనంగా సీతారాముల కల్యాణం


కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

చీరాల అర్బన్: పట్టణంలోని శ్రీరామమందిర వీధిలోని జానకిరామ ఎస్టేట్స్‌లో బుధవారం శీరాం త్రివిక్రమ్ మెమోరియల్ ట్రస్ట్, వికాస తరంగిణి చీరాల శాఖ, సమస్త భక్త బృందం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భద్రాచలం నుంచి వచ్చిన స్వామివార్ల రథంతో మంగళవారం సాయంత్రం పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. బుధవారం వేదమంత్రోచ్చరణలతో కన్నుల పండువగా తిరు కళ్యాణాన్ని నిర్వహించారు. భద్రాచలం నుంచి వచ్చిన అర్చకులచే కళ్యాణాన్ని నిర్వహించారు. అన్నప్రసాదాన్ని భక్తులకు అందించారు. కార్యక్రమాన్ని ట్రస్టు ప్రతినిధులు పర్యవేక్షించారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం అధిక శ్రావణ మాసం ధనిష్ఠ నక్షత్రం విదియ తిథి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర బుధవారం తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు.రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.


ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

బ్యాంకు ఖాతా నుంచి రూ. 1.13 లక్షల చోరీ

మార్టూరు: ఓ యువకుడి బ్యాంకు ఖాతా నుంచి అపరిచిత వ్యక్తి 1,13, 517 రూపాయలను వేరే ఖాతాకు ట్రాన్స్ఫర్ చేసుకున్న విషయమై బుధవారం రాత్రి మార్టూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది. మార్టూరుకు చెందిన మువ్వా శ్రీధర్ బాబుకు హైదరాబాద్ ఎస్సార్ నగర్లో ఐసీఐసీఐ బ్యాంకులో ఖాతా ఉంది. ఈ బ్యాంకు ఖాతా నుంచి బుధవారం ఉదయం గుర్తు తెలియని అపరిచిత వ్యక్తులు అక్రమంగా తమ ఖాతాకు బదిలీ చేసుకున్నట్లు శ్రీధర్ బాబు గుర్తించాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో శ్రీధర్ బాబు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు.

రెండు బైకుల ఢీ..ఇద్దరికి గాయాలు

పెద్దారవీడు: రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టుకోవడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల కేంద్రం పెద్దారవీడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. దోర్నాల పట్టణానికి చెందిన కోటపాటి బ్రహ్మయ్య ద్విచక్ర వాహనంపై మార్కాపురం వైపు వెళ్తున్నాడు. మార్కాపురం నుంచి పెద్దారవీడు చెంచుగూడేనికి మండ్లా చిన్నగురవయ్య ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. పెద్దారవీడు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు రాగానే రెండు ద్విచక వాహనాలు ఢీకొట్టుకోవడంతో కోటపాటి బ్రహ్మయ్య, చిన్నగురవయ్యకు గాయాలయ్యాయి. స్థానికులు 108కు ఫోన్ చేయగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి క్షతగాత్రులను మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానికులు మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ అధికారులు నూతనంగా రహదారి నిర్మించారని, స్పీడ్ బ్రేకర్లు వేయక పోవడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేయాలని కోరుతున్నారు.

పెరటికోళ్ల పెంపకంతో లాభాలు


కోళ్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

దర్శి: పెరటికోళ్ల పెంపకంపై అవగాహనతో అధిక లాభాలు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌వీవీఎస్ దుర్గాప్రసాద్ సూచించారు. షెడ్యూల్ కులాలు ఉపప్రణాళిక కింద రైతులకు కోళ్ల పెంపకంపై బుధవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులు ఆర్థికంగా ఎదగడానికి చేయూతనిచ్చే ఉద్దేశంతో రైతులకు పెరటికోళ్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం పెరటికోళ్లను పరిశీలించారు. పశువైద్యురాలు డాక్టర్ లీలాకృష్ణ, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

5న వైఏ మహిళా డిగ్రీ కాలేజీలో జాబ్‌మేళా

చీరాల అర్బన్: పట్టణంలో వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో శనివారం జవహర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మ బుధవారం తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో టీం మెంబర్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. మహిళా అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ పాసైన వారు అర్హులని, 18–20 సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న వారు టెన్త్, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్ల జెరాక్స్ తీసుకుని రావాలన్నారు. ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ద్వారా ఎంపిక జరుగుతుందని జేకేసీ మెంటార్ ఎస్వీ సుబ్బారెడ్డి తెలిపారు.

ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కేటాయింపు

ఒంగోలు అర్బన్: నియోజకవర్గాల వారీగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం గజిట్ విడుదల చేసింది. జిల్లాలో నియోజకవర్గాలకు నియమించిన అధికారులు యర్రగొండపాలెం నియోజకవర్గానికి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మార్కాపురం యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, దర్శికి ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి (ఒంగోలు), సంతనూతలపాడుకు కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఒంగోలు), ఒంగోలుకు ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి, కొండపికి సివిల్ సప్లయిస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మార్కాపురానికి మార్కాపురం ఆర్డీవో, గిద్దలూరుకు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కంభం యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కనిగిరి నియోజకవర్గానికి కనిగిరి ఆర్డీవో, పర్చూరుకు మెప్మా పీడీ (బాపట్ల), అద్దంకికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (కేటీజీఆర్‌పీ ఒంగోలు), చీరాలకు ఆర్డీవో (చీరాల), కందుకూరుకు ఆర్డీవో (కందుకూరు)లను నియమిస్తూ గజిట్ విడుదలైంది.

సమన్వయంతో అభివృద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న పేరయ్య

బల్లికురవ: మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, సంతమాగులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ చింతల పేరయ్య అన్నారు. గురువారం స్థానిక పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సమావేశానికి ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షత ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాలకు మంజూరు చేసిన సచివాలయాలు, రైతు భరోసా, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తి చేయాలన్నారు. బల్లికురవ, వల్లాపల్లి, కూకట్లపల్లి, చెన్నుపల్లి గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రం లేనందున వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్నారని తక్షణమే చెత్తనుంచి సంపద కేంద్రాలకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఎంపీడీవో సీహెచ్ కృష్ణ మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ ఆటల పోటీలు జరుగుతాయని చెప్పారు. గృహనిర్మాణ సంస్థ ఏఈ దుర్గా రమేష్ మాట్లాడుతూ ఆగస్టు 15 తరువాత జగనన్న కాలనీలో గృహ ప్రవేశాలు ఉంటాయని తక్షణమే అసంపూర్తి గృహాలను పూర్తి చేయించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, వీవోఏ, సెక్రటరీలపై ఉందన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో సుధ మాట్లాడుతూ ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎంఈఓ 1, 2లు వస్తం నాయక్,. రమేష్ బాబు తహసీల్దార్ కె. రవిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు, పీఆర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు హనుమంతరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో సరోజిని

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని చీరాల మున్సిపాలిటీ, చీరాల మండలం, వేటపాలెం మండలాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని రిటర్నింగ్ అధికారి, చీరాల ఆర్డీవో పి.సరోజిని తెలిపారు. తోటవారిపాలెం, కావూరివారిపాలెం, విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న భవనాల్లో విద్యుత్ సౌకర్యం, తాగునీరు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంప్‌లు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, వీఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి


వేటపాలెం: పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు


సంతమాగులూరు: చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న గ్రంథపాలకుడు

వేటపాలెం: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ఆధ్వర్యంలో జాండ్రపే హైస్కూలు వద్ద పంగళి వంశీయులను సన్మానించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు మాట్లాడుతూ వెంకయ్య దేశానికి చేసిన సేవ మరువలేనిదన్నారు. క్లబ్ కార్యదర్శి ఏవి సురేష్, సభ్యులు ప్రత్తి వెంకట సుబ్బారావు, పొగడ దండ రవికుమార్, కారంచేటి శివరామకృష్ణ, కొత్త వాసు, సతారామయ్య, ఖదీర్ భాష, కోటేశ్వర రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు (అద్దంకి): జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని స్థానిక గ్రంథాలయంలో బుధవారంగ్రంథపాలకుడు విజయ భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ పార్లమెంటుపై ఎగురుతున్న జాతీయ పతాకం పింగళి వెంకయ్య రూపొందించిందేనని చెప్పారు. ఆ జెండాలోని రంగులకు, ధర్మచక్రానికి ఎంతో అర్థం ఉందని చెప్పారు.

అద్దంకి రూరల్: జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు బుధవారం మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యానికి, ఐకమత్యానికి జాతీయ జెండా నిదర్శనమన్నారు. రమేష్, శ్రీనివాసులు, వెంకటరావు, వెంకటేశ్వర్లు, పద్మావతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.


అద్దంకి: పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

20 మంది వృద్ధులకు ఆర్థిక చేయూత


వృద్ధులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఘంటా అనిల్ కుమార్

చీరాల రూరల్: పేద వృద్ధులకు పద్మ భాస్కర్ ఫౌండేషన్ అండగా నిలుస్తోందని నిర్వాహకులు ఘంటా అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మరియమ్మపేటలో వనమ జయకుమార్ ఆధ్వర్యంలో 20 మందికి ఒక్కొక్కరికి రూ. 700 చొప్పున 16,000 మందుల ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు అనిల్ కుమార్ మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా తన శక్తికొలది అనాథలను, నిరుపేద వృద్ధులను ఆదుకొంటు వారికి కావాల్సిన నిత్యావసర సరుకులతో పాటు ఆర్థికంగా తనవంతు సహాయ సహకారాలను అందిస్తున్నట్లు చెప్పారు. తన సేవా కార్యక్రమాలను విస్తృత పరచే క్రమంలో తన తల్లిదండ్రులైన పద్మా భాస్కర్ పేరుతో ఫౌండేషన్‌ను స్థాపించి వారి పేరుమీద సాయమందిస్తున్నట్లు చెప్పారు. టట్టుపల్లి శ్యామ్‌కుమార్, మరియమ్మపేట గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.